# 413

"నేను సర్వశక్తిగల దేవుడను" ఆది.కాం 17:1

పల్లవి: ఆద్యంత రహిత ప్రభువా
రాజులకు రాజా ప్రభు యేసూ నీవే సదా

1. ఆది జనకుడు ఏదెను తోటలో - శోధనలో పడి వేధించినపుడు
ఆశలన్ని అడియాశలుగా జేసె - అధములను నీవు ఆదరింతువు
అమృతమూర్తి నీవే ప్రభూ! సాటి నీకెవరు?॥ఆద్యంత॥

2. స్థానము విడచి తన మహిమ విడచి
అనుదినము నిను దూషించువైరి
ప్రధానత్వమును పాడుచేసికొని - నీ ప్రభుత్వమున్ నిరాకరించిన
నీచున్ ప్రేమించితివి - ప్రభూ - సాటి - నీకెవరు? ॥ఆద్యంత॥

3. పిలిచితివి ఇశ్రాయేలు సంతతిని - వేలకొలది వాగ్దానములతో
కలిమియందున కలతలందున -తొలగిపోయిన తల్లడిల్లిన
చల్లగ కాచితివి - ప్రభూ - సాటి నీకెవరు?॥ఆద్యంత॥

4. రాజ్యమేలిరి రారాజులెందరో - రాజనగరుల రత్నాల సిరులతో
రాజ్యకాంక్షతో రణములు సలిపిరి
రథములను చూచి సదయున్ మరచిన?
నిత్య సాత్వీకుడవు ప్రభూ - సాటినీకెవరు?॥ఆద్యంత॥

5. పరమ జనకుని పలు వాక్కు లెన్నియో
ధరను ప్రజలకు ప్రవచించు కొరకై
నిర్ణయించితివి దైవజనులను - పేరాశ కలిగి పెడత్రోవ నడచిన
కరుణించితివి వారిన్ - ప్రభూ - సాటి నీకెవరు? ॥ఆద్యంత॥

6. పాడెదన్ ప్రభూ నీ ప్రేమ గీతమ్
పడిచెడిన నన్ను ప్రేమించితివని
కడిగితివి ప్రభు - కలుషము నెల్ల - విడచిన నేను నీ జాడలన్నియు
నడిపించె నావికుడ - ప్రభూ సాటి నీకెవరు? ॥ఆద్యంత॥